రూ.126కోట్ల పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు

సత్తుపల్లి రూరల్: అంబేద్కర్ ఆడిటోరియానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్, మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ, అభిమానులకు కరచాలనం చేస్తున్న కేటీఆర్

సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 30: రాష్ట్ర ఐటీ, పురపాల కశాఖమంత్రి కేటీఆర్ పట్టణంలో శనివారం పర్యటించి రూ.126కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తొలుత సత్తుపల్లిలో జేవీఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో మధ్యాహ్నం 2 గంటలకు వచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీపీ దొడ్డా హైమావతి, కమిషనర్ సుజాత స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రూ.5కోట్లతో నిర్మించే మినీ స్టేడియం నిర్మాణానికి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో రూ.4.56కోట్లతో నిర్మించే అంబేద్కర్ ఆడిటోరియానికి, వేంసూరు రోడ్‌లో రూ.2కోట్లతో నిర్మించే చాకలి ఐలమ్మ ఆడిటోరియం, రూ.కోట్లతో నిర్మించే షాదీఖానా భవన నిర్మాణానికి, రూ.5కోట్లతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి, రూ.కోటితో క్రిస్టియన్ భవనానికి, ఇంటర్నల్ డ్రైనేజీల నిర్మాణానికి, సింగరేణి బైపాస్ రోడ్‌ల ఏర్పాటుకు శంకుస్థాపనలు చేశారు. పర్యటనలో భాగంగా

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న గులాబీ శ్రేణులు

భారీ మోటారుసైకిళ్ల ర్యాలీలో మంత్రి కేటీఆర్ అగ్రభాగాన వాహనంలో రోడ్‌షోగా తరలిరావడంతో వేలాదిగా మహిళలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం కాకర్లపల్లి రోడ్‌లోని చంద్రగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు హాజరయ్యారు. కేటీఆర్ రాకతో ముందుగానే పట్టణాన్ని గులాబీ తోరణాలతో ముస్తాబుచేయడంతో ఎటుచూసినా పట్టణం గులాబీమయమై కనిపించింది. కార్యక్రమాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ వీపీ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ ఈఈ రంజిత్, డీఈ నవీన్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మచైర్మన్ వనమా వాసు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు స్వాగతం

మంత్రి కేటీఆర్ రాకకోసం ఎదురు చూస్తున్న నాయకులు

వైరారూరల్, సెప్టెంబర్ 30: కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆయిల్ పాం ఫ్యాక్టరీ శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావుకు మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ వల్ల మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. వైరా నియోజకవర్గంలో ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మించడం గొప్ప విశేషమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతం

వైరాటౌన్, సెప్టెంబర్ 30: కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథిరెడ్డి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కారేపల్లిలో బీఆర్ఎస్ సమావేశం

మాట్లాడుతున్న జడ్పీటీసీ వాంకుడోత్ జగన్

కారేపల్లి, సెప్టెంబర్ 30: బీఆర్ఎస్ కారేపల్లి మండల సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు కారేపల్లిలోని వైఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, రైతుబంధు జిల్లా కన్వీనర్‌లతో పాటు పలువురు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు హన్మకొండ రమేశ్, షేక్ గౌసుద్దీన్, డొంకెన రవీందర్, రాములు, జవ్వాజి శ్రీను, జడల కల్యాణ్, బుడిగ ప్రభాకర్, పేర్ని వెంకటేశ్వర్లు, పాలిక వీర స్వామి, బన్సీలాల్, సక్రు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ హామీల పట్ల హర్షం

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కృష్ణచైతన్య

సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 30: సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు శనివారం వచ్చిన రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖమంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీల పట్ల బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణచైతన్య హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలకు దళితబంధు యూనిట్లు పంపిణీ చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించే యోచనలో ఉన్నట్లు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు.

మండలానికి బతుకమ్మ చీరెలు వచ్చాయ్

ఐకేపీ కార్యాలయంలో బతుకమ్మ చీరెలు దించుతున్న అధికారులు

కల్లూరు, సెప్టెంబరు 30: ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు అందజేయనున్న బతుకమ్మ చీరెలు కల్లూరులోని ఐకేపీ కార్యాలయానికి శనివారం చేరుకున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. మండలానికి మొత్తం 16,209 చీరెలు వచ్చాయని, వీటిని బతుకమ్మ పండుగ నాటికి ప్రతి పంచాయతీలోని కార్యదర్శులు, ఐకేపీ అధికారుల ద్వారా మహిళలకు అందజేస్తామని పేర్కొన్నారు.

నర్సింహారావుకు నివాళి అర్పించిన ఎంపీపీ

తల్లాడ, సెప్టెంబర్ 30: మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన పులి నర్సింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు శనివారం మృతుడి చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దొడ్డ చిన్నశ్రీనివాసరావు, యువజన విభాగం నాయకులు లక్ష్మణ్, పడాల భాగ్యరావు, పడాల లక్ష్మయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

అశ్వాపురం, సెప్టెంబర్ 30: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న, వైద్య ఖర్చులకు డబ్బు లేక ఇబ్బంది పడుతున్న స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన ఇరుగు పున్నయ్యకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ బాధ్యులు అండగా నిలిచారు. వారు శుక్రవారం పున్నయ్యకు రూ.15వేలు అందించారు. ఫౌండేషన్ బాధ్యులు కె.సోమయ్య, ఇ.నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత

చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న మానస

వైరారూరల్, సెప్టెంబర్ 30: మండలంలోని గరికపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పుట్టినరోజు సందర్భంగా నేనున్నా మహిళా మండల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. గతంలో ఖమ్మం కలెక్టర్‌గా పనిచేసి సమయంలో గరికపాడు గ్రామాభివృద్ధికి కృషి చేశారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా అంగన్‌వాడీ పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నేనున్నా మహిళా మండల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మెరుగు మానస, సొసైటీ డైరెక్టర్ మెరుగు రత్నరాజు, మాతంగి రాంబాబు, అంగన్‌వాడీ ఆయా కోట లక్ష్మి, చిన్నారులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేత

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న మాలతీదాస్

వైరాటౌన్, సెప్టెంబర్ 30: సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో స్థానిక బాలాజినగర్‌లోని పలు కుటుంబాలకు నిత్యావసర వస్తువులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మాలతీదాస్, ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి పుల్లా రావు, సంస్థ ప్రతినిధులు ఎంపీ దాస్, నివేదిక, జాహ్నవి, ఏనుగు సుమన్‌బాబు పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

పెనుబల్లి: కేటీఆర్ సభకు వెళ్తున్న ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచ్, వేంసూరు: సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, కల్లూరు: సభకు బైక్ ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెనుబల్లి, సెప్టెంబర్ 30: సత్తుపల్లిలో జరిగిన ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభకు పెనుబల్లి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వెళ్తుండగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ర్యాలీని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

వేంసూరు..

వేంసూరు, సెప్టెంబర్30: సత్తుపల్లిలో జరిగిన మంత్రి కేటీఆర్ బహిరంగసభకు బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

కల్లూరు..

కల్లూరు, సెప్టెంబర్ 30: మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రల పర్యటన నేపథ్యంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతుబంధు సమితి సభ్యుడు లక్కినేని రఘుల ఆధ్వర్యంలో సత్తుపల్లి సభకు భారీగా తరలివెళ్లారు. కల్లూరు ప్రధాన సెంటర్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 5వేల మందితో మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు.